క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వేల్పూర్: జాన్కంపేట్‌లో ముగ్గురికి సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్ గౌడ్, జేమ్స్ గంగారెడ్డి, సోమ నర్సింహారెడ్డి, సాద శ్రీనివాస్, వినోద్, కిషోర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో..



బాల్కొండ: జలాల్‌పూర్‌లో 8 మందికి సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డికి, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్‌రె డ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మోహన్‌రెడ్డి, జక్క గంగారెడ్డి, సంజీవ్ రెడ్డి, అనిల్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గోనుగొప్పులలో..



మోర్తాడ్: భీమ్‌గల్ మండలం గోనుగొప్పులలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు బో జాగౌడ్, చరణ్‌గౌడ్, వంజరి శంకర్, సుదర్శ న్‌గౌడ్, బొర్రన్న, మాన్సింగ్, ప్రవీణ్ గౌడ్, న ర్సయ్య, బోడ గంగాధర్, ఇసూబ్, రాంచంద ర్, బోడ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడిలోనే చదివించండి



బాల్కొండ: సర్కార బడిలోనే చదివించండి అంటూ బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఆదివారం బడిబాట నిర్వ హించారు. మెండోరా మండల కేంద్రంలో ప్ర భుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహిళ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వ హించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. సర్కార్ బడి లోనే నాణ్యమై విద్యా బోధన జరుగుతుందని తెలిపారు.

కొనసాగుతున్న స్వచ్ఛ కార్యక్రమం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రామాలయంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు వారంలో ఏ దో ఒక రోజు ఓ గంట పాటు తమ పరిసరాల ను శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనం తరం ఆలయ పరిసరాలల్లో గల పిచ్చిమొక్కల ను, మురికి కాలువలో పేరుకుపోయిన పూడి కను తొలగించారు. సభ్యులు జీడీ రాజ్ కుమా ర్, నిశాంత్, అంజనేయులు, గణేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూ ర్వకంగా కలిశారు. శిల్పా కళావేదికలో బం డారు దత్తాత్రేయ జీవిత చరిత్రకు సంబంధిం చిన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకా విష్కరణ కార్యక్రమంలో ఆయన కలిశారు. పలు విషయాలపై చర్చించారు. బీజేపీ నాయ కులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

రుద్రూర్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాల ర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)కు మండల కేంద్రం లోని బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్థి నులు వై.మానస, బి.అలేఖ్య ఎంపికైనట్టు పాఠ శాల ఉపాధ్యాయులు తెలిపారు. వీరికి ప్రతి ఏడాది రూ.12 వేల చొప్పున నాలుగేళ్లు స్కాల ర్‌షిప్ పొందుతారు. స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులను రైడ్ కమిటీ సభ్యులు అభినం దించారు.

డబుల్ పంపిణీకి ముందడుగు

- ఐదేళ్ల క్రితం ఇళ్ల సముదాయానికి శంకుస్థాపన
- అసంపూర్తి పనులతో పంపిణీలో జాప్యం
- తాజాగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో రూ.80 లక్షలు మంజూరు



బోధన్ పట్టణ శివారులోని పాండుఫారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు

బోధన్: పట్టణంలోని పాండుఫారం శివారులో నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్ల పంపిణీకి ముందడుగు పడింది. పనులు మిగిలిపోవడంతో లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏళ్లు గడిచిపోయాయి. తాజాగా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో మిగిలిపోయిన పనుల పూర్తికి ప్రభుత్వం రూ.80 లక్షలు మంజూరుచేసింది. ఈ నిధులతో చేపట్టే పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను గృహ నిర్మాణ శాఖ అధికారులు పూర్తి చేసినట్టు తెలుస్తోం ది. ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేసి అప్పగిం చేందుకు గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇటీవల ఎమ్మెల్యే కూడా పెండిం గ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇళ్లను నిర్మించేందుకు 2018–19లో ప్రభుత్వం.. ఎకరం స్థలం కేటాయించి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 32 బ్లాకు లుగా వి భజించి ఒకే చోట మూడంతస్తులతో 384 ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఇళ్ల సముదాయం ప్రాంగణంలో డ్రైనేజీ, త్రాగు నీరు, సానిటేషన్‌కు సంబంధించిన పైప్‌లైన్ పనులు మిగిలాయి. నిధు లు సరిపోక, అదనపు నిధులు మంజూరు కాక జా ప్యం జరిగింది. దీంతో ఇళ్ల పంపిణీ ఆగిపోయింది.

లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఏ శాఖదో?

ఇళ్ల పథకం మార్గదర్శకాల ప్రకారం రెవెన్యూ అధి కారులు గతంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ శాఖకే అప్పగిస్తారా లేక స్థానిక మున్సిపల్ శాఖకు మారుస్తారా అనే విష యంలో స్పష్టత లేదు. ఈ నెలాఖరు వరకు మిగిలి పోయిన పనులు పూర్తి చేస్తామని గృహ నిర్మాణ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు.

వార్డుల వారీగా దరఖాస్తులు

బోధన్ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 38 వార్డులున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు సూచన మేరకు ఇళ్ల కోసం పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వ మారడం తో ఆ దరఖాస్తుల ఊసే లేకుండా పోయింది. డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం అర్హులైన పేదలు ఏళ్లుగా ఆశతో ఎదురు చూస్తున్నారు. అయితే లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తా రనే విషయంలో స్పష్టత లేదు. గత దరఖాస్తు లను పరిశీలిస్తారా లేక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పరిగణలోకి తీసుకుంటారా అనే విషయం తేలాల్సి ఉంది.

స్పెషల్ ఎడ్యుకేటర్స్ తమ నైపుణ్యాలను పెంచుకోవాలి



ఆర్మూర్ పట్టణంలో తరగతులకు హాజరైన స్పెషల్ ఎడ్యుకేటర్స్

ఆర్మూర్: స్పెషల్ ఎడ్యుకేటర్స్.. దివ్యాంగులకు శిక్ష ణ నిచ్చే క్రమంలో ఎప్పటికప్పుడు తమ నైపుణ్యా లను పెంచుకోవాలని డాక్టర్ రామరాజు సూచిం చారు. ఆర్మూర్ పట్టణంలోని హజారి కన్వెన్షన్ హాల్‌లో బుగారపు గురవయ్య కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ గుంటూరు వారి సహకారంతో సీఎస్ఐ బధిరుల పాఠశాల ఆధ్వర్యంలో డెవలపింగ్ లిట రసీ స్కిల్స్(రైటింగ్, రీడింగ్) అనే అంశంపై మూడు రోజుల ఆఫ్‌లైన్ కంటిన్యూషన్ రీహాబిలిటేషన్ ఎడ్యుకేషన్(సీఆర్ఈ) ప్రోగ్రామ్ ముగింపు కార్యక్ర మాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొగ్రామ్ కో–ఆర్డినేటర్ జక్కుల దయానంద్ అధ్య క్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రామ రాజు ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రీహ్యాబిలిటే షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్సీఐ) నిబంధనలకు అనుగుణంగా నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలను క్షేత్ర స్థాయిలో దివ్యాంగ విద్యార్థులకు శిక్షణ నివ్వడానికి ఉపయోగించాల న్నారు. దివ్యాంగుల వైకల్యాన్ని గుర్తించడంలో స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కు పలు సూచనలు ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బాల్కొండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మెండోరా బీజేపీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి అన్నారు. ఆదివారం బు స్సాపూర్‌లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ని ర్వహించి మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్‌ను విజ యవంతం చేయడంపై మోదీకి కృతజ్ఞతలు తెలుపు తూ తీర్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాల ను ప్రజలకు వివరించాలన్నారు. ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజల్లోకి తీ సుకెళ్లాలన్నారు. మండల ప్రభారి గంగా సాయన్న, మాజీ ఎంపీటీసీ నడ్పి సాయన్న, తదితరులు పాల్గొ న్నారు.

జోరుగా చేపల విక్రయం



ముప్కాల్ మండల కేంద్రంలో చేపలను కొనుగోలు చేస్తున్న ప్రజలు



వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో..



ఆర్మూర్‌టౌన్: కిటకిటలాడుతున్న చేపల మార్కెట్



నవీపేటలో చేపల మార్కెట్‌లో సందడి



రెంజల్‌లో చేపల కోసం బారులు తీరిన జనాలు

మృగశిరకార్తె సందర్భంగా ఆదివారం ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలో మత్స్యకారులు జోరుగా చేపలు విక్రయించారు. మృగశిర కార్తె రోజు తప్పనిసరిగా చేపలు తినా లన్న అభిప్రాయంతో చాలా మంది చేపలు కొనుగోలు చేయడానికి బారులు తీరారు. తొలకరి జల్లులు పడడంతో ఎలాంటి రోగాలు దరి చేరవద్దని చేప వంటకాలను భుజించడం ఆనవాయి తీగా మారిందని కొంతమంది చెబుతున్నారు. చేపలలో ఉండే సర్వరోగ నివారణ శక్తి ఎలాంటి రోగాలను రానివ్వదని నమ్ముతున్నట్లు చెప్పారు. చేపల మార్కెట్లు కిటకిటలాడాయి. సందట్లో సడేమియాలా చేపల ధరలను విపరీతంగా పెంచేశారు.

– బాల్కొండ/వేల్పూర్/నవీపేట/ఆర్మూర్‌టౌన్

మాలమహానాడు సంబరాలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోఆదివారం ఆర్మూర్ డివి జన్ మాల మహానాడు ఆధ్వర్యంలో చెన్నూరు ఎ మ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇచ్చి నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపు తూ సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్‌చౌర స్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, టపాసులు కాల్చి సంబరాలు నిర్వ హించారు. నేతలు రాజన్న, మూగ ప్రభాకర్, పులి గంగాధర్, శెట్పల్లి నారాయణ, పెద్ద భోజన్న, న్యా యవాది పోచన్న, పింజ రవి, పఠాని రాము, ద్యా వతి అశోక్, దార్ల ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి



రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ గణే ష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే 75వ (వజ్రో త్సవ) వార్షికోత్సవంలో గ్రామస్తులు అందరు భాగ స్వామ్యులు కావాలని నిర్వాహక కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేడుకలు వైభవం గా నిర్వహించాలని తీర్మానించారు. ఇందుకు వివి ధ కమిటీలు ఏర్పాటు చేశారు. సమావేశంలో గణేష్ మండలి అధ్యక్ష, కార్యదర్శులు చిదుర వీరేశం, గెం టీల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అంకాపూర్ నుంచి వచ్చే 33 కేవీ విద్యుత్ లైన్ల నిర్వ హణలో భాగంగా రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలి పారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వ హిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఇంటి ముంగిట్లోనే అడ్మిషన్లు

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం బడిబాట కార్యక్రమం
- రోజుకో పది మంది విద్యార్థులకు అడ్మిషన్లు జారీ చేయాలని ఉపాధ్యాయుల సంకల్పం
- గతంలో కంటే అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుందంటున్న ఉపాధ్యాయులు



పాలెంలో బడిబాటలో భాగంగా అడ్మిషన్లు చేస్తున్న టీచర్లు

మోర్తాడ్(బాల్కొండ): ప్రభుత్వ బడులను బలోపేతం చేసేం దుకు నిర్వహిస్తున్న బడిబాటలో భాగంగా విద్యార్థుల అడ్మి షన్లను వారి ఇంటి ముంగిట్లోనే ఉపాధ్యాయులు పూర్తి చేస్తు న్నారు. వెంటనే అడ్మిషన్లు పూర్తి చేస్తే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూసే అవకాశం ఉండదని ఉపాధ్యా యులు భావిస్తున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధార్ నంబర్, గతంలో చదు వుకున్న తరగతి, తల్లిదండ్రుల పేర్లు, ఇతర వివరాలను న మోదు చేసుకుని ప్రవేశ పత్రాలను నింపుతున్నారు. మోర్తా డ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, బాల్కొండ, వే ల్పూర్, భీమ్‌గల్ తదితర మండలాల్లోని అన్ని గ్రామాల్లోను పట్టణ వీధులలో బడిబాటను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్నారు. రోజుకు కనీసం పది మంది విద్యార్థులకు అడ్మిషన్లు జారీ చేయాలనే సంకల్పంతో ఉపాధ్యాయులు ముందుకు సాగుతుండటం విశేషం.

సత్ఫలితాలనిస్తున్న ట్విన్నింగ్..

ఒక గ్రామంలో ఉండే ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ట్విన్నింగ్(మిళితం) కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులకు తమ పై తరగతులు నిర్వహించే బడుల్లోని సౌకర్యాలపై అవగాహన కల్పిస్తు న్నారు. ట్విన్నింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తిప్పుతున్నారు. ఇలా అవగా హన కల్పించడం వల్ల విద్యార్థులు ప్రైవేటు బడులకు వెళ్ల కుండా ఉంటారని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తల్లిదండ్రులు సహకరిస్తున్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని మేము కోరుతుండటంతో తల్లిదండ్రులు సహకరిస్తున్నారు. ఇంటికి వెళ్లి అడ్మిషన్లు కోరితే సహకారం లభిస్తుంది. గతంలో కంటే ఎక్కువ మంది విద్యార్థులకు పాఠాలు చెప్పే పరిస్థితి ఏర్పడ నుంది. – ప్రమీలారాణి, హెచ్ఎం, యూపీఎస్ పాలెం

నేటి చిత్రం



కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయ్!

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హుస్నాబాద్ కాలనీలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. గుం పులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయపెడుతున్నాయి. చిన్నారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. కుక్కల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలి.

– జి. రామకృష్ణ, హుస్నాబాద్‌కాలనీ, ఆర్మూర్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

శిథిలావస్థలో వంతెన..!

- ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో వెంచిర్యాల్ వంతెన
- భయాందోళనలో ప్రయాణికులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం



వెంచిర్యాల్ శివారులో కాకతీయ కాలువపై నిర్మించిన వంతెన

బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్ శివారులో కాకతీయ కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. మోర్తాడ్ మండలం దొన్కల్ జాతీయ రహదారి–63 నుంచి మెండోరా మండలం చాకిర్యాల్ వద్ద జాతీయ రహ దారి–44ను కలపడానికి నిర్మించిన లింకు రోడ్డు ముప్కాల్ మండలం వెంచిర్యాల్ వద్ద కాకతీయ కాలువను దాటుతూ వెళ్తుంది. లింకు రోడ్డుకు పలు మార్లు మరమ్మతులు చేపట్టి డబుల్ రోడ్డు చేశారు. కాని వంతెన నిర్మాణాన్ని మరిచారు. దూర భారం తగ్గడం వల్ల నిత్యం ఈ మార్గం వాహనాలతో రద్దీగా ఉంటుంది. కాని వంతెన మరమ్మతుల గురించి కాని, ఇరుకు వంతెనను వెడల్పు చేయటా నికి కాని పాలకులు పూనుకోలేదు. దీంతో ప్రయా ణికులు వంతెనపై నుంచి ప్రయాణించటానికి జం కుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు స్పం దించి వెంటనే మరమ్మతులు లేదంటే వంతెన వెడల్పు చేస్తూ నూతన నిర్మాణం చేపట్టాలని కోరు తున్నారు. అసలే వంతెన ఇరుకుగా ఉంది. ఎదురె దురుగా వాహనాలు వచ్చే అవకాశం లేదు. ఒక వాహనం వెళ్లిన తరువాతనే మరో వాహనం వెళ్లా లి. వంతెన ముందర రోడ్డు లోతుగా ఉంది. ఎదు రుగా వచ్చే వాహనాలు కూడా కనిపించవు. ఇదీ ప్రస్తుతం వంతెన వద్ద పరిస్థితి.

ప్రతిపాదనలు పంపించాం

కాకతీయ కాలువపై వంతెన వెడల్పు చేయటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపటానికి సిద్ధం చేస్తున్నాం. గతంలో లైనింగ్‌తో కలిసి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. కాని ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదు. నిధులు మం జూరు కాగానే టెండర్లు పిలిచి వంతెన నిర్మిస్తాం.

– రఘుపతి, డిప్యూటీ ఈఈ, కాకతీయకాలువ

టార్గెట్ ఎక్కువ.. దరఖాస్తులు తక్కువ

- నందిపేట మండలంలో యువవికాసం పథకానికి ఆసక్తి చూపని నిరుద్యోగులు

నందిపేట్(ఆర్మూర్): మండలంలో రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి యువకులు అంతగా ఆసక్తి చూపలేదు. మండలా నికి వివిధ కార్పొరేషన్‌ల ద్వారా మంజూరైన యూనిట్ల కంటే దరఖాస్తులు తక్కువ రావడం గమనార్హం. ఆయా కార్పొరేషన్ల యూనిట్ల ఆధారం గా లబ్ధిదారులను గుర్తించే పనిని అధికారులు ఈపాటికే పూర్తిచేశారు. ఆయా బ్యాంకర్ల సిబిల్ స్కోర్ ఆధారంగా దరఖాస్తు దారుల్లో అర్హులను గుర్తించడం పూర్తిచేసి మండల కమిటీ ద్వారా జిల్లా కమిటీకి పంపించారు.

కార్పొరేషన్	రుణం	టార్గెట్	వచ్చిన దరఖాస్తులు
1.ఎస్సీ	రూ. 50 వేలు	36	47
	రూ. లక్ష	60	05
2.ఎస్టీ	రూ. 50 వేలు	27	01
	రూ. లక్ష	19	03
3.బీసీ	రూ. 50 వేలు	270	43
	రూ. లక్ష	180	128
4. మైనార్టీ	రూ. 50 వేలు	09	16
	లక్ష	15	75

రాణంపల్లి క్యాంపు వద్ద బస్‌షెల్టర్ పునర్నిర్మించాలి



రుద్రూర్: మండలంలోని రాణంపల్లి క్యాంపు వద్ద బస్‌షెల్టర్‌ను పునర్నిర్మించాలని స్థానికులు కోరు తున్నారు. రాణంపల్లి క్యాంపు, రాణంపల్లి గ్రామ స్తులు కోటగిరి, రుద్రూర్ మండల కేంద్రానికి వెళ్లా లంటే ఇక్కడే బస్సు కోసం వేచి ఉంటారు. రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డు ఎత్తు పెరగడం వల్ల ఇక్కడి బస్‌షెల్టర్ కుంగి పోయింది. వర్షం కురిసిన పుడు షెల్టర్‌లోకి నీరు చేరి పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు రోడ్డు పక్కన ఎండలో, వానలో నిలబడాల్సి వస్తోం ది. ప్రయాణికుల అవస్థలు గుర్తించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సినిమా

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-3 శ్రీశ్రీశ్రీ రాజావారు-11.45, హౌస్‌ఫుల్-5 (హిందీ)- 2.55, 6.30, 10.00

స్క్రీన్-4 థగ్‌లైఫ్-11.35, 3.00,6.30, 10.00

మాంసం ధరలు (రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్ 97,500 | వెండి(కిలో) 1,03,500

22 క్యారెట్స్ 90,002

– నిజామాబాద్ బిజినెస్